అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శుక్రవారం 31 మార్చి 2023

అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి మిల్కా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా మిషన్ కోఆర్డినేటర్ 1, జెండర్ స్పెషలిస్ట్ 2, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ1, ఎంటీఎస్ 1 పోస్టు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత వివరాలను ఆదిలాబాద్.తెలంగాణ.గౌవ్.ఇన్, ఆదిలాబాద్.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఏప్రిల్ 11లోగా జిల్లా కేంద్రంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - వాంకిడి

మండల కేంద్రంలోని జీఎంఆర్ పాత జిన్నింగ్ మిల్లులో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్ తెలిపారు. ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొంటారన్నారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తొమ్మిదో తరగతి విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-ముథోల్



మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సాయిచరణ్ అదృశ్యమైనట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థి దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. మహాశివరాత్రి సెలవుల్లో స్వగ్రామమైన బోరిగాం గ్రామానికి వచ్చి తిరిగి బడికి వెళ్లడం లేదు. ఇంటి దగ్గరనే ఉంటున్నాడు. 29న రాత్రి ఇంటి నుండి బయటకువెళ్లి తిరిగి రాకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో విద్యార్థి తండ్రి మచ్చువార్ లింగం గురువారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్యారమూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ దివ్యరెడ్డి-లింగారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహన్ని పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి మండల ప్రజాప్రతినిదులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. యువకులు శివాజీ అడుగుజాడల్లో నడిచి తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన మురళీధర్‌రెడ్డితో పాటు పలువురిని శాలువాతో సత్కరించారు. అనంతరం నిర్మల్ పట్టణ కౌన్సిలర్ రాజేందర్ ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ నారాయణరెడ్డి, అడెల్లి ఆలయ ఛైర్మన్ ఐటి చందు, మాజీ ఛైర్మెన్లు శ్రీనివాస్‌రెడ్డి, మాధవ్‌రావు, నాయకుల పాకాల రాంచందర్, మధుకర్, రాజు, రవీందర్‌రెడ్డి, కరుణసాగర్‌రెడ్డి, సాయన్న, మోహన్‌రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పండుగలు జరుపుకోవాలి



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో శ్రీరామనవమి వేడుకలను జరుపుకోవాలని సీఐ నారాయణ నాయక్ అన్నారు. గురువారం శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా పోలీసు కవాతు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ నుండి మొదలైన కవాతు తెలంగాణచౌక్, ఎన్టీఆర్ చౌక్, రాజీవ్ గాంధీచౌక్, శివాజీచౌక్ మీదుగా తిరిగి పోలీస్‌స్టేషన్ చేరుకుంది. ప్రత్యేక బలగాలతో నిర్వహించిన కవాతు ద్వారా ప్రజలకు పోలీసులపై విశ్వాసం పెరుగుతుందని సీఐ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ స్టేషన్‌ల ఎస్ఐలు ఆర్.శంకర్, రజనీకాంత్, రాజు, ప్రభాకర్‌రెడ్డితో పాటు సర్కిల్ పరిధిలోని సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నాయి.

పోచమ్మ ఆలయ నిర్మాణనికి భూమి పూజ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి-బి గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన పోచమ్మ ఆలయ నిర్మాణనికి గురువారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఆలయలకు మహర్దశ వచ్చిందన్నారు. నూతన ఆలయ నిర్మాణనికి సహకారం అందజేసి, నిధులు మంజూరు చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో మండలంలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓస రాజేశ్వర్, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ కళ్యాణి గోవర్ధన్, సుమన్ యాదవ్, కాంట్రాక్టర్ సురేష్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమాన్ మందిరం వార్షికోత్సవం

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ఆలూరు గ్రామంలోని శ్రీ దాస ఆంజనేయ స్వామి మందిరం (జంగల్ హనుమాన్) మొదటి వార్షికోత్సవం పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మీ - భోజన్న ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తోట భూలక్ష్మి-భోజన్న దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల ప్రజలు, హనుమాన్ దీక్ష స్వాములు, ప్రముఖులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర నుండి మద్యం..!

- కుమురం భీం- ఆసిఫాబాద్ జిల్లాలో తగ్గిన మద్యం అమ్మకాలు
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పన్నుల భారమే కారణం
- గతేడాదితో పోలిస్తే 25 నుండి 30 శాతం వరకు తక్కువైన అమ్మకాలు

మహారాష్ట్రకు మద్యం అక్రమ రవాణా అనేది ఒకప్పటి మాట. ఇప్పుడు పరిస్థితి మారింది. మహారాష్ట్ర నుండే ఇక్కడికి మద్యం రవాణా అనేది నిత్యకృత్యంగా మారింది. పెద్ద ఎత్తున అక్కడి నుండి ఇక్కడికి మద్యం రవాణా జరగకపోయినా, మద్యం ప్రియులు మాత్రం తమకు దగ్గరలోనే ఉన్న మహారాష్ట్ర నుండి మద్యం తీసుకొచ్చి నిల్వ చేసుకుంటున్నారు. దీంతో మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కుమురంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది గణనీయంగా మద్యం అమ్మకాలు తగ్గాయి.



నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహారాష్ట్రలోని చంద్రాపూర్, గడ్చిరోలి జిల్లాలకు సరిహద్దులోనే కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఉంది. చంద్రాపూర్ జిల్లాలో మద్యం దుకాణాలు ఉండగా, గడ్చిరోలి జిల్లాలో ఇప్పటికీ మద్యపాన నిషేధం అమలులో ఉంది. మన జిల్లాలోని వాంకిడి నుండి కేవలం 40 కిలోమీటర్ల దూరంలో రాజురా ఉంది. ఇక్కడ బార్ ఉండడంతో ఇక్కడి నుండి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పరిసర ప్రాంతాల మద్యం ప్రియులు మద్యం బాటిళ్లు తీసుకువచ్చి నిల్వ చేస్తున్నారు. చంద్రాపూర్ జిల్లా కేంద్రం నుండి కూడా తీసుకువస్తున్నారు. మన జిల్లాలో మద్యం బాటిళ్లకు అధిక ధరలు ఉండడంతో, కొందరు మహారాష్ట్ర నుండి తీసుకువచ్చిన మద్యం బాటిళ్లను ఇక్కడి రేట్లకు కానీ, లేదా కొద్ది మొత్తంలో తక్కువకు విక్రయిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు మహారాష్ట్ర మద్యానికే మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా కాగజ్‌నగర్‌లో మద్యం నాణ్యతపై పలు అనుమానాలు ఉన్నాయి. ఇక్కడి మద్యం కల్తీ అవుతుందనే ఆరోపణలు ఉండడం, తక్కువ ధరకే మహారాష్ట్ర మద్యం దొరకుతుండడం, అది కూడా కల్తీ కాని మద్యం కావడంతో అక్కడి మద్యానికే డిమాండ్ నెలకొంది.

దృష్టి సారిస్తున్నాం : విలాస్, ఎక్సైజ్ సీఐ, కాగజ్‌నగర్

మహారాష్ట్ర నుండి మద్యం తరలింపుపై దృష్టి సారిస్తున్నాం. ఇప్పటికే సర్కిల్ పరిధిలో రెండు కేసులు నమోదు చేశాం. మహారాష్ట్రలో తక్కువ ధరకు మద్యం దొరుకుతుండడంతో అటువైపు మొగ్గు చూపుతున్నారు. మహారాష్ట్ర నుండి ఇక్కడికి ఒక్క బాటిల్ కూడా మద్యం తీసుకువచ్చేందుకు అనుమతి లేదు. దీనిపై ప్రధానంగా దృష్టి సారిస్తాం.

పన్నుల పెంపే కారణం

మహారాష్ట్రతో పోలిస్తే తెలంగాణలో మద్యం బాటిళ్లకు అధిక ధరలు ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వ పన్నే కారణమని తెలుస్తోంది. ఏడాది క్రితం వరకు రాష్ట్ర ప్రభుత్వ పన్ను తక్కువగా ఉండగా, ప్రస్తుతం పన్ను పెంచడంతో మద్యం ధరలు విపరీతంగా పెరిగాయి. ఏడాది క్రితం చీఫ్ లిక్కర్ క్వార్టర్ బాటిల్ ధర రూ. 95 ఉండగా, ఇపుడు రూ. 120 అయ్యింది. హై లిక్కర్ క్వార్టర్ ధర రూ. 300 ఉండగా, ఇపుడు రూ. 340 అయ్యింది. ఫుల్ బాటిల్‌కు వచ్చే సరికి చీఫ్ లిక్కర్‌కు రూ. 100, హై లిక్కర్‌కు రూ. 200 వరకు పెరిగింది. మహారాష్ట్రలో రాయల్ ఛాలెంజ్, రాయల్ స్టాగ్ రెండు లీటర్ల బాటిల్‌కు రూ. 1850 ఉండగా, తెలంగాణలో రూ. 2950 ఉంది. అంటే ఒక్క రెండు లీటర్ల బాటిల్ మీద రూ. 1100 తేడా ఉండడంతో అక్కడి నుండే ఈ బాటిళ్లను తెచ్చుకునేందుకు మద్యం ప్రియులు ఆసక్తి కనబరుస్తున్నారు. మిగిలిన బ్రాండ్ల మద్యం బాటిళ్ల మీద కూడా తేడా అధికంగా ఉంది.

25 శాతం మేర తగ్గిన అమ్మకాలు

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆసిఫాబాద్ జిల్లాలో మద్యం అమ్మకాలు తగ్గాయి. గతేడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో రూ. 67 కోట్ల 61 లక్షల మద్యం అమ్మకాలు జరగగా, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో రూ. 61 కోట్ల 97 లక్షల అమ్మకాలు జరిగాయి.

ఆసిఫాబాద్ జిల్లాకు డిపో ద్వారా లిఫ్టింగ్ అయిన మద్యం వివరాలు (కోట్లలో)

నెల	2022	2023	తగ్గిన అమ్మకాలు
జనవరి	21.49	20.05	1.44
ఫిబ్రవరి	23.30	21.22	2.08
మార్చి	22.82	20.70 (27 వరకు)	2.12
మొత్తం	67.61	61.97	5.64

కాగజ్‌నగర్ సర్కిల్ పరిధిలో లిఫ్టింగ్ వివరాలు (కోట్లలో)

నెల	2022	2023	తగ్గిన అమ్మకాలు
జనవరి	10.97	9.50	1.47
ఫిబ్రవరి	12.85	10.71	2.14
మార్చి	11.76	10.25 (27 వరకు)	1.51
మొత్తం	35.58	30.46	5.12

ఈ మూడు నెలల కాలంలోనే రూ. 5 కోట్ల 64 లక్షల మద్యం అమ్మకాలు తగ్గాయి. ముఖ్యంగా కాగజ్‌నగర్ సర్కిల్ పరిధిలో పెద్ద మొత్తంలో మద్యం అమ్మకాలు తగ్గినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ సర్కిల్ పరిధిలో 13 మద్యం దుకాణాలు ఉండగా, ఈ మూడు నెలల కాలంలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ. 5 కోట్ల 12 లక్షల మద్యం అమ్మకాలు తగ్గాయి. కాగజ్‌నగర్ పట్టణంలో ఒక్కో మద్యం దుకాణంలో రోజుకు రూ. 2 లక్షల మద్యం అమ్మకాలు అంటే నెలకు రూ. 60 లక్షల అమ్మకాలు జరిగేవి. కాని ఇపుడు రోజుకు రూ. 1.50 లక్షల అమ్మకాలు అంటే నెలకు రూ. 40 నుండి రూ. 45 లక్షల వరకు మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయి.

నేడు సీఐటీయూ విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సీఐటీయూ తిర్యాణి మండల విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని కొమురంభీం కాంప్లెక్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా నాయకులు వెలిశాల కృష్ణమాచారి తెలిపారు. గురువారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ ఐదో తేదీన నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం కోసం ఈ సమావేశం నిర్వహించనున్నామని, దీనికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని రైతులు, రైతు కూలీలు, ఉపాధి హామీ కూలీలు, సంఘటిత, అసంఘటిత కార్మికులతో పాటు అన్ని రంగాల కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండం శంకర్, మడావి చంద్రకళ, వెడ్మ ఉర్మిళ, కుర్సెంగ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి సీఆర్ఆర్ జన్మదిన వేడుకలు



ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి సి. రాంచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అంతకుముందు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్‌రావ్ పాటిల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా సేవాదల్ చైర్మన్ భేదోడ్కర్ మోతీరాం, ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాసే వెంకట్‌రావ్, యాసం నర్సింగ్‌రావ్ పాల్గొన్నారు.

నేడు వారసంతకు వేలంపాట

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంతకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నామని సర్పంచ్ ఓరగంటి నర్మద పెంటన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు 10 వేల డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

వాంకిడి : మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే వారసంతకు శుక్రవారం వేలం పాట నిర్వహిస్తున్నామని సర్పంచ్ బండె తుకారాం తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ.50 వేలు డిపాజిట్ చేయాలన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిర్పూర్(టి) : సిర్పూర్ గ్రామ పంచాయతీలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత వేలం పాట శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్టు ఈఓ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్వహించే వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీ పేరున రూ.50 వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వారు 24 గంటలలోపు 50 శాతం రూపాయలు కట్టాలని, వేలంలో పాల్గొనే వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయి ఉండకూడదని తెలిపారు.

ఓపెన్ వర్శిటీ విద్యార్థులకు కౌన్సెలింగ్ తరగతులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు 2023-24 విద్యాసంవత్సరానికి కాంట్రాక్టు మరియు కౌన్సెలింగ్ తరగతులను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 2, 8, 9, 16, 23 తేదీలలో స్థానిక ఎస్‌కేఈ డిగ్రీ కళాశాలలో ఈ తరగతులు నిర్వహించనున్నామని, సెమిస్టర్ 2, 4, 6 విద్యార్థులు తప్పనిసరిగా ఈ తరగతులకు హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9866398678 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ - వాంకిడి

శ్రీరామనవమిని పురస్కరించుకొని బంబారా గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక హాజరై కళ్యాణాన్ని తిలకించారు. అంతకుముందు జెడ్పీటీసీ అజయ్‌కుమార్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కమిటీ సభ్యులు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మహారాష్ట్ర, రాజూరా, లకడ్‌కోట్, వీరూర్, వరూర్ ప్రాంతాల నుండి కూడా భక్తులు హాజరయ్యారు.

బెజ్జూర్ : మండలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. బెజ్జూర్, చిన్నసిద్ధాపూర్, ఎలుకపెల్లి, మర్తిడి, సలుగుపెల్లి, పాపన్‌పేట, కృష్ణపెల్లి తదితర గ్రామాల్లో రాముని కళ్యాణాన్ని నిర్వహించారు. బెజ్జూర్ రంగనాయక ఆలయం ప్రాంగణంలో రాముల వారి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించి వివాహ కార్యక్రమాన్ని వేద మంత్రోచ్ఛరణలతో చేశారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

సిర్పూర్(టి) : శ్రీరామనవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ పరిధిలో గల శ్రీరామ ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.



వాంకిడిలో..

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని కోదండ రామాలయం, చెడ్వాయి గ్రామంలోని చీకటయ్య గుట్ట వద్ద శ్రీ సీతారాముల కళ్యాణాన్ని గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. సంజీవనగర్‌లోని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోదండ రామాలయ కమిటీ సభ్యులు, శ్రీరామ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.


కౌటాల : మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త వాసాల సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు గట్టమేకల గట్టయ్య ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తుమ్మిడిహేటి ప్రాణహిత నది తీరాన గల సంత్ శ్రీ కార్తీక్ మహారాజ్ ఆలయంలోనూ సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ అధ్యక్షుడు బొల్లంపల్లి ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీఐ సాదిక్‌పాషా సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దహెగాం : మండల కేంద్రంతో పాటు మండలంలోని బీబ్రా, ఇట్యాల, బోర్లకుంట, కొత్మీర్, ఐనం, లగ్గాం, కొంచవెల్లి, చిన్నరాస్పెల్లి, గెర్రె, హత్తిని తదితర గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండే వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం బీబ్రా గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హనుమాన్ మాలధారకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలంలోని జాం పట్టాభి సీతారామస్వామి, స్వర్ణలోని కోదండ సీతారామ స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణనికి అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయం తరపున ఆలయ ఛైర్మెన్ ఐటి చందు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ముఖ్య అతిథులుగా పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మహా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షులు వెంకట్‌రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ నారాయణరెడ్డి, అడెల్లి పోచమ్మ మాజీ ఛైర్మన్లు మాధవ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మల్లేష్, హాధి, భోజారెడ్డి, భోజన్న, దినేష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కౌటాలలో..



దహెగాంలో..



సారంగాపూర్‌లో..

జమామసీద్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కడెం

మండల కేంద్రంలోని జమామసీద్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. జమామసీద్ నూతన కమిటీ అధ్యక్షులుగా ముబారక్ బిన్ మొహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ హకీమ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సైఫోద్దిన్, ఎండీ అమ్జత్ ఖాన్ కోశాధికారిగా సయ్యద్ వజీయుర్, రహమాన్, ఎండీ మక్బుల్ ఖాన్ ఎన్నికయ్యారు.



అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
శుక్రవారం 31 మార్చి 2023

రామాలయ నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



శ్రీరామ నవమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిక్షాకాలనీలో గల శ్రీరామ మందిర నిర్మాణం కోసం డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ రూ.11వేలు విరాళం గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు మంగేష్, గుడిపెల్లి నగేష్, భూపెల్లి శ్రీధర్, ఖడే సంతోష్, భేదోద్కర్ మోతీరామ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు



ఆదిలాబాద్ అర్బన్..

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం తొలిసారి ఈ వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ మైదానంలో శ్రీరాముని విగ్రహంతో ప్రారంభమైన శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా సాగింది. గుస్సాడీ నృత్యాలు, యువత కేరింతల కొడుతూ నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. అంతకుముందు శ్రీరాముని విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రాముని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ అనాదిగా వస్తున్న వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శోభయాత్రను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుతంగా కొనసాగించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సీఎం కేసీఆర్ తిరుపతి మాదిరిగా రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లతో కొండగట్టును అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. బాసరకు రూ.50 కోట్లు కేటాయించారని ఆలయాల అభివృద్ధిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని పేర్కొన్నారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని వివరించారు. భారత సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించడమే అసలు సిసలైన ధర్మాన్ని పాటించడమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ మెట్టు ప్రహ్లాద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆలాల అజయ్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్:శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే ప్రతి ఏటా పండుగ వేళా హిందు ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహంతో కులమతాలకు, రాజకీయలకు అతీతంగా శోభాయాత్ర చేపడతారు. ఇందులో భాగంగానే హిందు సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్రను స్థానిక గోపాలకృష్ణ మఠం నుండి మఠాధిపతి యోగానంద సరస్వతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్లబండి మహేందర్ పలువురు జెండా ఊపి ప్రారంభించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా బందోబస్తు చేపట్టారు. శోభాయాత్రలో యువకులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా నేతాజీ చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, అశోక్ రోడ్ మీదుగా తిరిగి గోపాలకృష్ణ మఠానికి చేరుకుంది.

ఉట్నూర్:సీతారాముల కళ్యాణం గురువారం మండలంలో పాత ఉట్నూర్‌లోని రామాలయ ఆవరణలో వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు ఎమ్మెల్యే దంపతులు ఆజ్మీరా రేఖా నాయక్, శ్యామ్ నాయక్, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్‌తో పాటుగా ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి ఆలయం వరకు తలంబ్రాలను తీసుకొచ్చారు. కల్యాణ మండపంలో భక్తులు, స్వాముల సీతారాముల నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రముఖులు, పాత రవీందర్, రాజా గోపాల్, కొండెరి రమేష్, ప్రకాష్, అశోక్ ఉన్నారు.

కుభీర్:మండలంలోని శివసాయి ఆలయంలో పార్డి(బి), పల్సి, సోనారి, గోడపూర్ తదితర గ్రామంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామంలో శ్రీరాముని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభోవంగా వేదపండితులతో శ్రీ సీతారాముల కల్యాణం జరిపించి భక్తులకు తీర్థప్రసాదాలు అందరజేశారు. అదే విధంగా కొందరు రైతులు తమ తమ వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులను ప్రారంభించి, ఈ ఏడాదిలో పంటలు బాగా పండి పడిపశు వులు సమృద్ధి చెందేలా చూడాలని రైతులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు గ్రామ ప్రజలు రైతులు ఉన్నారు.

లక్ష్మణచాంద:శ్రీరామ నవమి పురస్కరించుకొని మండలంలోని రామాలయాల్లో గురువారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.



ఉట్నూర్‌లో..



ఇంద్రవెల్లిలో..



ఆదిలాబాద్ టౌన్



ఆదిలాబాద్ అర్బన్..

వడ్యల, చామన్‌పల్లి గ్రామాలలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయాలు అన్ని భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. రామ నామ స్మరణతో పరిసరాలు హోరేత్తాయి.

తాంసి :శ్రీరామనవమి పురస్కరించుకొని గురువారం తాంసి మండల కేంద్రంతో పాటు హస్నాపూర్, బండల్‌నాగపూర్, పాలోడి, భీంపూర్ మండలంలోని అర్లి, కరంజీ గ్రామాలతో పాటు పలు గ్రామాల్లోని శ్రీరామ ఆలయాల్లో సీతారాముల కళ్యాణం ఎంతో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అయ గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు సర్పంచ్‌లు సతి సమేతంగా మంగళ సూత్రాలు మెట్టెలను తలంబ్రాలు పట్టు వస్త్రాలను సమర్పించారు. వేద పండితులు వీరయ్య సతీష్ మంత్రోచ్చరణలతో కళ్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు బండల్‌నాగపూర్ అర్లి(టి) ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీ నగేష్ హస్నాపూర్‌లోని రామ మందిరంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వచ్చినా భక్తులకు గ్రామస్తులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకన్న స్వప్న రత్న ప్రకాష్, నర్సింగ్, జెడ్పీటీసీ రాజు, ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి, నరేందర్, గ్రామ పెద్దలు మధుకర్, వెంకట్‌రెడ్డి, పరమేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

జైనథ్:శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని మండలంలోని బోరజ్ గ్రామంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే జోగు రామన్న సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కే.సురేందర్ రెడ్డి, సర్పంచ్ నిమ్మల దేవిదాస్, పలు గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కడెం:శ్రీరామనవమి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ ప్రత్యేక



కడెంలో..

పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలందరికి సుఖసంతోషాలతో పాటు అయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హనుమాన్ దీక్ష భక్తులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్:ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. గురువారం అన్ని రామలయాల్లో భక్తులు పోటెత్తారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీరామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతారామ కళ్యాణాన్ని వీక్షించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అదేవిధంగా శాంతినగర్ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో సైతం కళ్యాణ ఉత్సవం వైభవంగా సాగింది. అలాగే న్యూ హౌసింగ్ చాంద ఇతర రామలయాల్లో గ్రామాలలో, వాడ వాడాలో ఆలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడంతో పండుగ వాతావరణం కనిపించింది. అనంతరం అన్ని ఆలయాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాసర:మండల కేంద్రంలోని రేణుకపూర్ హనుమాన్, బజార్‌గల్లి హనుమాన్ ఆలయల వద్ద గురువారం సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ప్రత్యేకంగా తయారు చేసిన మండపాలలో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి కల్యాణ వేడుకను వేద పండితుల వేద మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. సీత రామ కళ్యాణాన్ని భక్తులకు పండితుడు వివరించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.పూజ కార్యక్రమాలలో సర్పంచ్ లక్ష్మణ్‌రావ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాన్ని అందజేశారు. అనంతరం సీత రాములను గ్రామ పురవిధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి:శ్రీరామనవమి ఉత్సవాన్ని మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలో రాంసింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున మహిళల, పురుషుల నృత్యాలు చేస్తూ, శోభ యాత్ర నిర్వహించారు. దీనికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. మహిళలు శోభయాత్రలో పాల్గొన్నారు.

గుడిహత్నూర్ :శ్రీరామనవమి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన హనుమాన్ దీక్షాపరుల వీరహనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులతో, కాషాయవర్ణ శోభితంగా నిలువెత్తు హనుమాన్ జెండాలతో నిర్వహించిన ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్‌ల సభ్యులు హజరయ్యారు. శోభాయాత్రకు మండలం నలు మూలల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. ప్రాచీన శివాలయంలో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. హనుమాన్ భక్తులతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. జెడ్పీటీసీ పతంగే బ్రహ్మనంద్ మాట్లాడారు. దుష్టశక్తుల నాశనానికి ఐక్యత అవసరమన్నారు. మతం పేరుతో రాజకీయాలు చేయవద్దని పేర్కొన్నారు. హైందవ సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పీఏసీఎస్ చైర్మెన్ ముండే సంజీవ్ కుమర్, శివాలయ కమీటీ చైర్మెన్ ధరంపాల్ అగర్వాల్, శ్రీరాం లాందాడే, ముండే రావణ్, యెల్మల్‌వార్ సంజీవ్, నరేష్, మఠాధిపతి గజానంద్, సచిన్ రాథోడ్, మేఘావత్ వివేకానంద్ ఉన్నారు.

దిలావర్‌పూర్:మండల కేంద్రంలోని శ్రీరామ మందిరంలో గురువారం శ్రీ రామ నవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేగామ శంకర్ శర్మ, సంజయ్ శర్మ, ప్రదీప్ శర్మలు వేద మంత్రలతో కన్నుల పండువగా సీతా రాముల కళ్యాణం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం చూసేందుకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. సాయంకాల సమయంలో హిందు వాహిని తరపున తలపెట్టిన శ్రీ రాముని భారీ విగ్రహ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సాపూర్(జి) మండలంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు...

మండలకేంద్రంలోని శ్రీరామాలయంలో గురువారం ఉదయం సీతారాముల విగ్రహాలకు పురోహితులు పాల్దె నరహరి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల విగ్రహాలను ఊరేగించి భక్తుల సమక్షంలో కల్యాణం



ఆదిలాబాద్ టౌన్

జరిపించారు. మండల కేంద్రానికి చెందిన నిమ్మ రాజేశ్వర్ రాజశ్రీ, డాక్టర్ ప్రీతం, డాక్టర్ ప్రత్యూష, ప్రణీత్, నీరజ దంపతులు శ్రీ రాముని కల్యాణం కొరకు పట్టు వస్త్రాలు, పూజ కార్యక్రమాలు, అన్నదానం చేశారు.

రాంపూర్‌లో శ్రీ రామనవమి ఉత్సవాలు...

నర్సాపూర్ మండలంలోని రాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపంలో దేగామ నరేష్ శర్మ ఆధ్వర్యంలో గురువారం సీతారాముల కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామాలయ కళ్యాణ మండపానికి దేవాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్ రెడ్డి రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. మండపం పనులు 80 శాతం పూర్తయిన నూతన కళ్యాణ మండపంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కడెం:మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని హనుమాన్ దీక్ష పరులు భక్తులు గురువారం స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ద్విచక్ర వాహనాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా కాషాయ జెండాలు పట్టుకొని జై శ్రీరామ్ శ్రీరామ్ అంటూ రామ నామస్మరణతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. దీంతో గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హనుమాన్ దీక్ష పరులు భక్తులు తిరుపతిగౌడ్, గొర్రె నరేష్, రాజు, అంజి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఖానాపూర్:శ్రీరామనవమి వేడుకలను గురువారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. అనంతరం మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రేఖా నాయక్, పెంబి జెడ్పీటీసీ జానుబాయిలు ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా మస్కాపూర్ రామాలయంలో కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ గ్రామవాసి బాశెట్టి నర్సయ్య బాశెట్టి శివకుమార్ మహా అన్నదానం సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి కళ్యాణ వేడుకల్లో మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సీఐ నారాయణ నాయక్, ఎస్సై శంకర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

సారంగాపూర్ :మండలంలోని జాం గ్రామంలో శ్రీ రామనవమి పురస్కరించుకొని హిందూ వాహిని ఆధ్వర్యంలో గ్రామ వీధుల గుండా శ్రీ రామ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పూజ నిర్వహించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత నృత్యాలతో గ్రామ వీధుల గుండా శ్రీ రామ ఉత్సవ విగ్రహంతో శోభాయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహినీ జిల్లా ఉపాధ్యక్షులు దాత్రిక రాము, సహ సంయోజక్ దాసరి ప్రశాంత్, కరిపే విలాస్, నరేష్, ప్రశాంత్, రాజశేఖర్ వీడీసీ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్ :మండల కేంద్రంలోని దేవుళ్లగుట్టపై సాయిబాబా ఆలయ ఆవరణలో అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు గురువారం గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులకు, దాతల సహాయంతో విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కోతి దేవుని ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యం వీరయ్య శంకర్, లక్ష్మారెడ్డి హనుమాన్ దీక్ష స్వాములు తోకల రమేష్, సతీష్, సాయికుమార్ పాల్గొన్నారు.

ముధోల్ :మండలంలోని వివిధ గ్రామాల్లో, శ్రీరామనవమి వేడుకలను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక పురాతన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముని కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీరాముని శోభాయాత్ర పురస్కరించుకొని ప్రధాన వీధుల్లో భక్తుల సౌకర్యార్థం మజ్జిగను పంపిణి చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సీఐ వినోద్ రెడ్డి, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా శ్రీరామనవమి వేడుకల సందడి కనిపించింది.



తాంసి



లక్ష్మణచాందలో..



దిలావర్‌పూర్‌లో..

ఆర్జీయూకేటీ విద్యార్థులకు వన్ టైం పరీక్షకు అవకాశం

వివరాలు వెల్లడించిన డైరెక్టర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో బీటెక్ ఆరు సంవత్సరాలు పూర్తి చేసి పాస్ కాని విద్యార్థులకు యూనివర్సిటీ వన్ టైం పరీక్షలకు అనుమతి ఇచ్చినట్లు యూనివర్సిటీ డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం యూనివర్సిటీ విడుదల చేసిన మార్గదర్శక వివరాలను డైరెక్టర్ సతీష్ కుమార్ వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ ప్రతిపాదన మేరకు సభ్యులు ఆమోదం తెలపడంతో యూనివర్సిటీలో చదివిన విద్యార్థులకు వన్‌టైం చాన్స్ పరీక్షకు అవకాశం కల్పించిందని అన్నారు. ఆరు సంవత్సరల వ్యవధిలో బీటెక్ కోర్సు చదివి పాస్ కానీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఆర్జీయూకేటీ యూనివర్సిటీ ప్రారంభమైన 2008 నుండి 2014 వరకు ప్రవేశం పొందిన విద్యార్థులు పూర్తి సమయం బీటెక్ చదివి ఉండి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. పై అర్హత గల విద్యార్థులు ఈ నెల 27 మార్చి నుంచి నుండి ఏప్రిల్ 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.10వేలు ఒక పేపర్‌కు ఫీజు మూడు వేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. డైరెక్టర్ ఆర్జీయూ ఐఐటీ అనే పేరుమీద గుర్తింపు పొందిన జాతీయ బ్యాంకు నుండి డీడీ తీయాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు కోసం వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్జీయూకేటీ.ఏసీ.ఇన్‌ను సందర్శించవచ్చని డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.

విద్యార్థులు తల్లిదండ్రులు వినతులు...

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో ఆరు సంవత్సరాల బీటెక్ పాస్ కానీ ఇంజనీరింగ్ విద్యార్థులు తల్లిదండ్రులు వినతుల మేరకు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వన్‌టైై పరీక్షల నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఆ నిర్ణయం మేరకు యూనివర్సిటీ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఓఈ వినోద్, అడిషనల్ సీఓఈ సునీల్ కుమార్, రామరాజు పాల్గొన్నారు.

బాధిత కుంటుబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామానికి చెందిన పుర్రె చిన గంగన్న ఇల్లు గత రెండు రోజుల కింద ప్రమాదవశాత్తు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బ్యాంక్ అఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి తన కూతురి పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం బాధిత కుటుంబానికి రూ.10వేల విలువగల నిత్యావసర సరుకులను అందజేసి ఉదారతను చాటుకున్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం సభ్యులు నిత్యావసర సరకులు, రూ.3వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సూరం భగవాండ్లు, జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న, జిల్లా కార్యదర్శి దాసరి బాబన్న సంఘం సభ్యులు మొట్టె కిరణ్ కుమార్, కాడే స్వామి, బేర దేవన్న, ఎల్పుల కిరణ్, శశికాంత్, నేతుల గంగన్న, రాళ్లబండి శంకర్, క్రాంతి కుమార్, ఎలుగు ఆనంద్, గడుగు పోచ్చన్న, రమేష్, గజానన్, మున్నా ఉన్నారు.

కౌన్సిలర్ల నివాస గృహాలకు నోటీసులు

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్



మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశాలకు రాకుండా, నోటీసులు తీసుకోక పోవడంతో మున్సిపాలిటీ అధికారులు గురువారం కౌన్సిలర్‌ల నివాస గృహాల గోడలకు నోటీసులు అంటించారు. ఈనెల31 శుక్రవారం నిర్వహించనున్న సమావేశానికి హాజరు కావాల్సిందిగా, అలాగే అజెండా వివరాలను ఈ నోటీసులో పేర్కొన్నారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కుభీర్

మండలకేంద్రంలోని బాలాజీ జిన్నింగ్ మిల్లులో శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హాజరవుతున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11గంటలకు మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

భారీ పోలీసు బందోబస్తు మధ్య శ్రీరాముని శోభాయాత్ర



నవతెలంగాణ-భైంసా

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గురువారం భైంసాలో భారీ పోలీసు బందోబస్తు మధ్య శ్రీరాముని శోభాయాత్ర కొనసాగింది. పురాణ బజార్‌లోని గోశాల నుండి ప్రారంభమైన శోభయాత్ర కాలనీలోని రామ్ లీలా మైదానం వరకు కొనసాగింది. ఉదయం వేళ ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, బీజేపీ నియోజకవర్గ నాయకులు రామారావు పటేల్, మోహన్ రావు పటేల్‌తో పాటు పలువురు పూజలు చేసి యాత్రను ప్రారంభించారు. శోభయాత్రలో ప్రత్యేక వాహనంలో శ్రీరాముని ఉత్సవ విగ్రహన్ని ఉంచి యాత్రను నిర్వహించారు. యాత్రలోయువకుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది సంఖ్యలో ప్రజలు రావడంతో శోభ యాత్ర పండుగ వాతావరణంలో కొనసాగింది. ఆయా సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు తాగునీటి పంపిణీ ప్రసాద వితరణ చేశారు. ఏఎస్పీతో పాటు పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు అదనపు బలగాలు బందోబస్తులో పాల్గొన్నాయి.



కలప డిపోలో సీసీ కెమెరా ఏర్పాటు

నవతెలంగాణ-భీమారం

భీమారం అటవీ కలప డిపోలో గురువారం సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎఫ్ఎస్ఓ రామకృష్ణ సర్కార్ తెలిపారు. చెన్నూర్-భీమారం సరిహద్దు ప్రాంతం రక్షిత అటవీ ప్రాంతంలో ఉన్న కలప డిపోలో నిల్వ చేసిన కలపను మంరింత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లలో బాగంగా ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలప డీపో ఆవరణలో ఇక ముందు సిబ్బందితో పాటు ఈ ప్రత్యేక నిఘా నేత్రాలు పనిచేయడం వల్ల అటవీ సంపదకు మరింత భద్రత తోడౌతుందని తెలిపారు.

జిల్లా కేంద్రంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

శ్రీరామనవమినీ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నాట్యాచారుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు కూచిపూడి నృత్యం ప్రదర్శించి తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఏకిరాల శ్రీనివాస్, అలయకమిటి సభ్యులు గుండా కిరణ్, డా.నరేందర్, రాజశేఖర్, సునీల్, మహేష్, భద్రయ్య, రమణ, రవీందర్, ఇతర పోషకులు హాజరయ్యారు.



రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగిందని డీజీఎం పర్సనల్ అరవిందరావు ఒక ప్రకటన పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా నుంచి అత్యధిక బొగ్గు ఉత్పత్తి 33,225 కాగా, 36,282 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ఐఏఎస్ దిశనిర్దేశంలో, డైరెక్టర్ల సలహాలు సూచనల మేరకు శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి రవాణాలో ముందుకు వెలుతోందని, అత్యధిక టన్నుల ఉత్పత్తి, రవాణా చేయడం జరిగిందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటివరకు ఒక్కరోజులో ఇంత అత్యధిక ఉత్పత్తి, రవాణా జరగలేదని, బుధవారం అత్యధిక బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా చేయడం జరిగిందని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల, అధికారులు, అన్ని యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో ఈ ఉత్పత్తి, రవాణా చేయడం జరిగిందని వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బీసీ సంక్షేమ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య అన్నారు. గురువారం శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొనడానికి మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే రేఖా నాయక్‌కు వినతి పత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేఖా నాయక్ వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కోరారు. దీంతో మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేఖా నాయక్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కోకన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మంచిర్యాల్ జిల్లా కో కన్వీనర్, కదార్ల నరసయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘ కోకన్వీనర్, ఆడెపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగున్నతి పత్రాల అందజేత



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనిపై ఉద్యోగున్నతి పొందిన 15 మంది ఉద్యోగులకు కాసిపేట-2 ఇంక్లైన్ గని మేనేజర్ రవీందర్, టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి కారుకూరి రాంచందర్ చేతుల మీదుగా ప్రమోషన్ ఆర్డర్ కాపీలను అందించారు. ముగ్గురు కోల్ కట్టర్, ముగ్గురు ట్రామర్, ఒక లైన్ మన్, 5 సపోర్ట్ మన్, ఒక టబ్ రిపేర్ మజ్దూరు, ఒక హామర్ మన్ ప్రమోషన్స్ రాగా వారికి పత్రాలను అందించారు. ఈ సంధర్భంగా మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ ప్రమోషన్స్ పొందిన ఉద్యోగులు ఉత్పత్తి ఉత్పాదకత పెంచే విధంగా నైపుణ్యంతో పని చేయాలని, సింగరేణిలో కాసిపేట-2 ఇంక్లైన్ గనికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, ఫిట్ ఇంజనీర్ బోదిరెడ్డి రఘు, సంక్షేమాధికారి భార్గవ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

గాయపడిన నాయకునికి పరామర్శ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని గుండి గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు రాంక రాజ్మాల్ ఉగాది పండుగ రోజున ప్రమాదవశాత్తు కాలు విరిగి శస్త్ర చికిత్స చేసుకుని ఇంటికి వచ్చిన నేపథ్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేణి మల్లేష్ ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన వివరాలు తెలుసుకొని తొందరగా కోలుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు హిప్రే సందీప్, వార్డు సభ్యులు ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా రామనవమి వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్

రామ నవమిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంతో పాటు తాడిహత్నూర్ గ్రామంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామంలో రామనవమి శోభయాత్ర నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, సీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, నాయకులు రెడ్డి జాదవ్, తాడిహత్నూర్ ఉపసర్పంచ్ విష్ణుఫడ్, కోటగిరీ విశాల్, శివాజీ చకోర్, సత్య నారాయణ, రాజు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

- వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

శ్రీరామనవమి వేడుకలు జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు జనకపూర్‌లోని కోదండ రామాలయంలో పండితులు నిమ్మ కంటి సంతోష్ సినిమా ఆధ్వర్యంలో మహేష్ శర్మ, విజయ్ కుమార్ శిరీష్‌శర్మ శ్రీధర్‌శర్మ, మహేశ్వర్‌శర్మ రాజశేఖర్‌శర్మ పూర్ణచందర్‌శర్మ తిరుపతి చారిల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం 4:30 గంటలకు ప్రారంభమైన ప్రత్యేక పూజలు కళ్యాణం వరకు కొనసాగాయి. పట్టణంలోని తూల్యపూర్ మురళీ గౌడ్ ఇంటి వద్ద నుండి బయలుదేరిన శోభాయాత్ర గాంధీచౌక్, వివేకానందచౌక్, అంబేద్కర్‌చౌక్, కుంమురంభీంచౌక్ మీదుగా భారీ ఎత్తున ఆంజనేయ స్వామి మాలదారులు ప్రజలతో అద్యాంతం కన్నుల పండువగా శోభాయాత్ర కొనసాగింది. సీతారాముల కల్యాణం చూడడానికి జిల్లా కేంద్రంతో పాటు, చుట్టూ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నిమ్మకంటి సంతోష్ శర్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రాణా ప్రతాప్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



భీమారంలో..

వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

జనకాపూర్ రామాలయంలో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణానికి ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు కోవలక్ష్మి, సోనేరావు, కుమారుడు సాయిరాంతో, జడ్పీటీసీ నాగేశ్వరరావుతో కలిసి పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు. జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్, అదనపు కలెక్టర్ రాజేశం, ఎస్పీ సురేష్ కుమార్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఏఎస్పీ అచ్చేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాస్ సీఐ రానా ప్రతాప్, ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మాజీ చైర్మన్ వెంకన్న, బీజేపీ రాష్ట్ర నాయకుడు సతీష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం భద్రయ్య, చిలుకూరి రవి, పత్రే గిరి, గాజర్ల శైలేందర్, శివ చందు, రాకేష్‌లు ఎమ్మెల్యే ఆత్రం సక్కును ఘనంగా సన్మానించారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

శ్రీరామనవమిని పురస్కరించుకొని కోదండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని డీఎస్పీ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు విశాల్ ఇతర నాయకులు పాల్గొన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంచినీరు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, నాయకులు శైలేందర్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

శ్రీరామనవమి సందర్భంగా జనకాపూర్‌లోని రామాలయం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయగా ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ సీఐ రాణా ప్రతాప్, ఎస్సై గంగన్న పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం, బాలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట తిరుపతి, జిల్లా ప్రచార కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా రైతు అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, మండల అధ్యక్షుడు సిరికొండ కృష్ణ, డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మెంగ్రే ఆకాష్, సంఘ సభ్యులు వైరాగడే రమేష్, సుధాకర్, బాబురావు, ప్రహ్లాద్, సదాశివ్ పాల్గొన్నారు.

జన్నారం : మండల కేంద్రంలోని పొన్కల్ గ్రామపంచాయతీ రాంనగర్ లో శ్రీ రామలయంలో, తిమ్మాపూర్ పవిత్ర గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, మండలంలోని రోటి గుడా బాదంపల్లి, మురిమడుగు, రాంపూర్ తదితర గ్రామాల్లో శ్రీరాముని కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయాలను సుందరంగా తీర్చిదిద్ది, ఆలయాల ముందు పందిర్లు వేసి వేదమంత్రాల మధ్య సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పొనకల్ రామాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ సీతారాములకు ప్రత్యేక పూజలు చేసి తీర్థపసాదాలను స్వీకరించారు.

భీమిని : మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోతురాజుల రాజయ్య, ముత్తినేని శ్రీనివాస్ దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నారాయణ, రమేష్, మల్లేష్, తిరుపతి, బాపు, శ్రీనివాస్, భూమయ్య రమేష్, పెర్క శంకర్, లచ్చన్న గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నస్పూర్ : మున్సిపాలిటీలోని పలు దేవాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. నస్పూర్ కాలనీలోని వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణమహోత్సవానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధాకుమారి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను అందజేశారు. ఎస్ఓ టు జీఎం దంపతులు త్యాగరాజు శ్యామల, ఐకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ దంపతులు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎంలు శివ రావు, చిరంజీవులు దంపతులు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జున, పేరం రమేష్ పాల్గొన్నారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.

కెరమెరి : మండల కేంద్రంలోని స్థానిక శివాలయం ఆవరణలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుండే భక్తులు కళ్యాణ మహోత్సవానికి తరలి రావడంతో సందడి నెలకొంది. స్థానిక వ్యాపారి రామకృష్ణ ఇంటి వద్ద వరుడు(రాముడు),మరో వ్యాపారి అశోక్ ఇంటి వద్ద వధువు (సీత)ను అలంకరించి బ్యాండు మేళలతో మండపానికి తీసుకువచ్చారు. అనంతరం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వ్యాపారులు జగన్, గణేష్, బంటు, గ్రామ పెద్దలు నారాయణ్, నగేష్, సుధాకర్ పాల్గొన్నారు.

పండ్ల రసాలు పంపిణీ

రామనవమి సందర్భంగా భక్తులకు మైనార్టీ యువకుల ఆధ్వర్యంలో పండ్ల రసాలు పంపిణీ చేశారు. శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో మత సామరస్యానికి ప్రతీకగా మైనార్టీ యువకులు పండ్ల రసాన్ని పంపిణీ చేసి తమ స్నేహ భావాన్ని వ్యక్తం చేశారు. మొదట ఎస్సై వెంకటేష్‌కు పండ్ల రసం అందించారు. పండ్ల రసాన్ని పంపిణీచేసిన వారిలో ధనోర ఉప సర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, స్థానిక బీఎంఎస్ వైద్యుడు నదీమ్ పాల్గొన్నారు.

తాండూర్ : మండలంలోని మాదారం, కొత్తపెల్లి, తాండూర్, ఐబి ఆలయాల్లో శ్రీరామనవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో జరిపిన సీతారామ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

కాసిపేట : సోమగూడెం భరత కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చి వేడుకలను తిలికించారు. ముందుగా ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహించారు. మద్యాహ్నాం అన్నదాన కార్యక్రమం నిర్వహించి అప్పగింతలు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సోమగూడెం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఉపాధ్యాక్షుడు రంగు రవి తేజ, ఉప సర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు. ధర్మరావుపేటతో పాటు సల్పాలవాగు వద్ద ఉన్న రామాంజనేయ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. దేవాపూర్, కాసిపేట, కోమటిచేను తదితర గ్రామాల్లో రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

భీమారం : శ్రీరామనవమిని పురస్కరించుకొని



జైపూర్‌లో..

గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణమహోత్సవం ఘనంగా నిర్వహించారు. గత 39 సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోందని ఆలయ అర్చకులు పవీణ్ తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చేకూర్తి సత్యనారాయణ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టి ఆలయం మరింత పుణరుద్ధరించారు. అనంతరం హనుమాన్ భక్తలచే సాయం సంధ్యవేళల్లో షోభయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గద్దె రాంరెడ్డి, భీమారం ఎంపీటీసీ చేకూర్తి సరోజిని పాల్గొన్నారు.

జైపూర్ : శ్రీరామ నవమిని పురస్కరించుకుని వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో గురువారం సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరుపుకున్నారు. షెట్‌పల్లిలో గల రామాలయంలో సీతారాముల కల్యాణానికి స్థానిక జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి, సర్పంచ్ దంపతులు మేడి ధనలక్ష్మి దంపతులు, శివ్వారం గ్రామంలో గల రామాలయంలో జరుపుకున్న సీతారాముల కల్యాణానికి స్థానిక సర్పంచ్ దంపతులు ఆవిడపు అనిత గణేష్ దంతపులు పుస్తే మట్టేలు, తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యానోత్సవాన్ని తిలకించేందుకు గ్రామ పంచాయతీ పరిధి వారితో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు భారీగా తరలిచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటి ఆధ్వర్యంలో చలువ పందిళ్లు, తాగు నీటి వసతి ఏర్పాటు చేశారు.



కెరమెరిలో మజ్జిగ పంపిణీ చేస్తున్న మైనార్టీ యువకులు



జన్నారంలో..



నస్పూర్‌లో..



ఆసిఫాబాద్‌లో మజ్జిగ పంపిణీ..

కార్మికుల హక్కులను కాలరాస్తున్న

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

నవతెలంగాణ-నస్పూర్

కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజీత్ కుమార్ అన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో గురువారం శ్రీరాంపూర్ ఓసిలో ఏప్రిల్ 05 న ఛలో ఢిల్లీ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి నేటి వరకు దేశంలోని సంపదను ఆధాని, అంబానీలకు అమ్ముతుందని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, కార్మికుల హక్కులను కాలేరాసే విధంగా తెచ్చిన 4లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న 72 రకాల స్కీములను ప్రైవేటికరణ చేసే దిశగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దేశంలోని విద్య, వైద్యం, ఉపాధి, రంగాలను కార్పొరేట్ చేతుల్లో పెడుతుందని ఆరోపించారు. దేశంలోనే పెట్టుబడుదారులు, కార్పొరేట్ల కోసం ఆదాని, అంబానీల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, దీనికి నిదర్శనమే దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అన్నిటినీ చౌకగా అమ్మటమేనన్నారు. విద్యుత్ సవరణ 2022 బిల్లును తీసుకొని రావడం దానికి నిదర్శనమని పేర్కొన్నారు.



వ్యవసాయ కార్మికుల పరిస్థితి తన దారుణంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరంతో పోలిస్తే ఇప్పుడు ఉపాధి హామీ పథకానికి తక్కువ నిధులు కేటాయించిందని, వ్యవసాయ కార్మికులకు, పని దినాలు తగ్గిస్తూ, కూలీ రేట్లు తగ్గిస్తూ, కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. కార్మికుల హక్కులు కాపాడుకోవడానికి ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమంలో కార్మికులు, ప్రజలు రైతులు, కర్షకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి గట్టు మహేందర్, ఫిట్ కమిటీ సభ్యులు సమ్మన్న, సంపత్, శ్రీనివాస్, తిరుపతి, సురేష్, అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.

అశోక్ సామ్రాట్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలోని అంబేత్కర్ విగ్రహాల వద్ద గురువారం అశోక్ సామ్రాట్ జయంతి వేడుకల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి, అశోక్ సామ్రాట్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించరు. ఈ సందర్భంగా బౌద్ధ సంఘం తాలుక అధ్యక్షులు బాసర్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ సామ్రాట్ అశోక్ కలింగ యుద్ధంలో విజయం సాధించిన అనంతరం, యుద్ధంలో వేలమంది ప్రజలు మరణించడంతో పాటు ఇండ్లు ధ్వంసమవడం అశోకుడు గమనించి ఇంతటి నష్టానికి కారకున్ని అయ్యానని శాంతియుత మార్గంలో నడవాలని ప్రతిన భూని బౌద్ధ మతం స్వీకరించారని తెలిపారు. అనంతరం, భారత దేశ ప్రజలకు ప్రజాసౌమ్యనికి ప్రతీక అయినటువంటి అశోక ధర్మచక్రం దేశ ప్రజలకు అంకితం చేశారని అన్నారు. ప్రతి ఒక్కరు అతని అడుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలుక సంయుక్త కార్యదర్శి డోంగ్రే సదాశివ్, మండల అధ్యక్షుడు ముడిమాడుగుల నర్సయ్య, పాపయ్య, విలాస్ పాల్గొన్నారు.



అకాల వర్షం అపార నష్టం

- ప్రకృతి వైపరిత్యానికి నేలరాలిన మామి పంట
- ఆందోళనలోనకు గురవుతున్న రైతులు



నవతెలంగాణ-భీమిని

అకాల వర్షం, ఈదురుగాలులతో మామిడి పంట పలు మండలాల్లో నేల రాలి అపార నష్టం మిగిల్చింది. బెల్లంపల్లి నియోజకవర్గంలోని భీమిని, తాండూర్, కన్నపెల్లి మండలాల్లో వందల హెక్టార్లలో రైతులు మామిడి పంటలు సాగుచేస్తారు. గత నాలుగైదు సంవత్సరాలుగా మామిడి రైతు ప్రకృతి వైపరిత్యానికి మామిడి రైతు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సంవత్సరం కాస్త పూత బాగా ఉండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్న తరుణంలో ప్రకృతి కన్నెర జేసింది. ఒక్క సారిగా వాతవరణంలో మార్పులు రావటంతో మామిడి రైతుల ఆశలు అడిఆశలు చేసింది. పంట చేతికి వచ్చే సమయంలో పిందె దషలోనే నేలరాలింది. ఇలా వాతావరణంలో మార్పు వల్ల ప్రతిసారి మామిడి పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టాల్లో కురుకు పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాలుగా ప్రకృతికి, దొంగలకు తట్టుకొని బయటికి వచ్చిన మామిడికాయలు సరైన ధర రాక ఇతర రాష్ట్రాలకు తీసుకెళ్లి అమ్మాల్సి వస్తుందని ప్రభుత్వం చొరవ తీసుకొని మామిడి కౌలు రైతుకు నష్టపరిహారం అందించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

చాంద(టి)లో వైభవంగా సీతారాముల కల్యాణం

ఆదిలాబాద్ రూరల్ : మండలంలోని చాంద(టి) గ్రామంలో గురువారం కన్నుల పండువగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో డీసీసీ అధ్యక్షుడు సాజీద్‌ఖాన్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖడే సంతోష్, జిల్లా సేవాదల్ కాంగ్రెస్ భేదోడ్కర్ మోతీరాం, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సంగ రాజు యాదవ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు గొడం వినోద్, మాజీ ఎంపీటీసీ ఆరె పొచ్చన్న ఉన్నారు.